

## కందుల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 15 శనివారం సంపుటి : 29 సంచిక : 62

# కొనసాగుతున్న రెవెన్యూ అధికారుల సస్పెండ్....!



- వై.పాలెంలో అసలేం జరుగుతుంది.....?
- అసలు అధికారులు తప్పించుకున్నారు....!
- కేవలం దళితులపైనే ప్రతాపమా......?
- రిజిస్ట్రేషన్ చేసిన చేయించుకున్న వారిపై చర్యలేవి...?

(అగ్ని ప్రతినిధి ఎర్రగొండపాలెం)

ఎర్రగొండపాలెం ఎస్సీ నియోజకవర్గంలో గడిచిన తొమ్మిది నెలల కాలంలో అవినీతి రాజ్యమేలుతున్న మాట మాత్రం జగమెరిగిన సత్యం...తమకు అనుకూలంగానే పనులు చేయాలంటూ ఒక పార్టీకి చెందిన నాయకులు, అధికారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని సమాచారం.తాము చెప్పిన వారికే పనులు చేయాలని,లేని పక్షంలో మీ అంతు చూస్తామంటూ హెచ్చరికలు జారీ చేసిన వైనం సైతం వినిపిస్తోంది. తమకు అనుకూలంగా పని చేయకుంటే బదిలీలు చేయిస్తాం అంటూ ఎన్నడూ లేని విధంగా ద్వితీయ,తృతీయ శ్రేణి నాయకులు, ఇంకా క్రిందిస్థాయిలో ఉన్న నాయకులు సైతం కార్యాలయాలలో తిష్ట వేసి మరి అధికారులకు హెచ్చరికలు జారీ చేసిన పరిస్థితులు కనబడ్డాయి. ప్రస్తుతం ఈ క్రమంలోనే పట్టణంలోని మార్కాపురం రోడ్డులో గల ఒక సర్వే నెంబర్లు తప్పుడు ఆన్లైన్లోనే చేసి ఉన్నారని రెవెన్యూ అధికారులపై జిల్లా అధికారులు సస్పెన్షన్ల పర్వానికి తెర తీశారు. కానీ అసలు విషయానికి వస్తే ఆ సర్వే నెంబర్లు గతంలో స్థానికంగా ఉన్న ఒక వ్యక్తి, ఒక అగ్రవర్ణానికి చెందిన వ్యక్తికి ఆన్లైన్ చేసి ఉన్నారని..,ఆవ్యక్తులు ఆన్లైన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారని సమాచారం. వాస్తవంగా ఆ వ్యక్తికి ఆ స్థలంలో స్థలం ఉన్న మాట మాత్రం వాస్తవం. కానీ మండలంలోని ఇతర ప్రాంతాలకు చెందిన కొందరితో పాటు స్థానిక రెవెన్యూ అధికారులుసైతం వారి అనుసూయుల చేత ఈ ఆన్లైన్లో చేసి ఉన్నారని తమ చేతికి మట్టి అంటకుండా సంబంధిత తహసిల్దార్ ఇతరులపై నెట్టివేశారని ఆరోపణలు సైతం మండలంలో వినిపిస్తున్నాయి. వాస్తవంగా ఒక స్థలం ఇతరుల పేరిట మంజూరు కావాలంటే సంబంధిత పంచాయతీ అధికారులతో పాటు తర్వాత సర్వేయర్, విఆర్ఓ, ఆర్ఐ అనంతరం మండల తహసిల్దార్ వద్దకు చేరుతుంది. కానీ ఇక్కడ మాత్రం ఈ ప్రయోగానికి తెర తీసిన కొందరు రెవెన్యూ ఉద్యోగులు కేవలం ఒక వర్గానికి చెందిన అధికారులను మాత్రమే ఎంచుకొని తమ పనులను పూర్తి చేసుకున్నరని వార్తలు వినపడుతున్నాయి. ఈ సర్వే నెంబర్లు మృతి చెందిన వ్యక్తి అగ్రవర్ణానికి సంబంధించిన వారు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తి అగ్రవర్ణమే. రిజిస్ట్రేషన్ చేపట్టిన వారు అదే. అసలు విషయానికి వస్తే ఈ సర్వే నెంబర్లు గతంలో బ్రహ్మాజీ అనే వ్యక్తిపై ఉన్నాయి. దానిని గురుజేపల్లికి చెందిన కొందరు వ్యక్తులు వాటిని ఆ స్థలాన్ని ఆన్లైన్ చేపించుకున్నారు. దానికి సంబంధించి పంచాయతీ అధికారులు సైతం క్లియరెన్స్ సర్టిఫికెట్ చేసి ఉన్నారు.తదనంతరం సంబంధిత సర్వేయర్లు వీఆర్వోలు, తహసిల్దార్లు అనుమతి ఇచ్చారు. అనంతరం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కొందరు దానిని అడ్డగోలుగా ఆన్లైన్లో చేసి ఉన్నారు...పరిస్థితి ఈ విధంగా ఉంటే కేవలం అక్రమంగా ఆన్లైన్ చేయించుకున్న వారు స్థలాన్ని పొందిన వారిని అందుకు కారణమైన వారిని 2లో

## గిరిజన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు వేగవంతం చేయాలి




అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల (మార్చి 14): దోర్నాల మేజర్ పంచాయతీ లోని ఐనముక్కలలో 49 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న గిరిజన (ఐటిడిఎ) మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, కాంట్రాక్టర్ లతో మాట్లాడి పనులలో జాప్యం జరగకుండా త్వరగతిన హాస్పిటల్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకు రావాలని కోరారు. ఈ ఆసుపత్రి పూర్తి అయితే పశ్చిమ ప్రాంత గిరిజన ప్రజలఆరోగ్యాన్ని కాపాడు కోగలమని తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, మాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వైసీపీ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- సమస్యలు తన దృష్టికి తీసుకోని రావాలి అని కార్యకర్తలకు దైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే అన్నా
- తర్లుపాడు మండల కార్యకర్తల సమావేశంలో మాజి ఎమ్మెల్యే అన్నా





అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 14): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త తమ వంతు కృషి చేయాలని గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు కోరారు. శుక్రవారం మార్కాపురం టౌన్ జవహర్ నగర్ కాలనీలోని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తర్లుపాడు మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నా 2లో

## కందుల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 14) : మార్క్ ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోలు చేసే కందుల, సెనగల మరియు మినుముల కేంద్రాలను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శుక్రవారం ప్రారంభించారు.మొదటగా మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం కొనకనమిట్ల మండలం లోని నాగరాజు కుంట గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. చివరగా పొదిలి పట్టణంలోని వాసవి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు వ్యాపారస్తులకు కందులు, మినుములు, శనగలు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వమే మార్క్ ఫెడ్ మరియు నాఫెడ్ ద్వారా మార్కెట్ రేటు కంటే ఎక్కువ ధరకు పప్పు ధాన్యాలను కొనుగోలు చేసి నాలుగు రోజుల్లో రైతులు అకౌంట్లో డబ్బులు జమ చేస్తారని అన్నారు.కూటమి ప్రభుత్వం, రైతులు పట్ల ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, మాలపాటి వెంకటరెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రెవెన్యూ అధికారుల సస్పెండ్....!

మొదటి పేజీ తరువాయి

పక్కన పెట్టి కేవలం దళిత ఉద్యోగులైన ముగ్గురు ఉద్యోగులపై గతంలోనే చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మరో సర్వేర్ పై సస్పెన్షన్ ప్రకటించారు.. కానీ ఇందులో పూర్తిగా భాగస్వాములైన, ఆన్లైన్ చేయించుకున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండల ప్రజానీకం సైతం ప్రశ్నిస్తున్నారు. అసలు రిజిస్ట్రేషన్ కు కారణమైన రిజిస్ట్రేషన్ అధికారులపై చర్యలు ఎక్కడ అంటున్నారు. ఇప్పటికే ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో అవినీతి ఆరోపణలతో ఉద్యోగులు ఇక్కడ బాధ్యతలు స్వీకరించాలా లేదా అన్న ఆలోచనలో ఉన్నారు. కొందరు ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు వలన నియోజకవర్గం భ్రష్టు పట్టిన మాట మాత్రం వాస్తవం.చేసిన వారు బాగానే ఉన్నారు అందుకు కారణమైన బ్లాక్ షోడోలు బాగానే ఉన్నారు.. కానీ అక్రమంగా స్థలాలు పొందిన వారు, అధికారులను మోసగించిన వారు అందుకు కొందరు అధికారులు బాగానే ఉన్నా కూడా క్రింది స్థాయి ఉద్యోగులమైన దళితులపై ఇంత కక్షల అంటూ కొందరు ఉద్యోగులు అంటున్నారు. మొత్తంమీద ఎర్రగొండపాలెం నియోజకవర్గం లో మాత్రం అవినీతి తాండవం ఆడుతున్న మాట మాత్రం వాస్తవం. రోడ్లు వేయాలంటే ముడుపులు చెల్లించవలసిందే. నియోజకవర్గంలోని ఒక మండల స్థాయి అధికారికి సెలవు పెట్టాలన్న నగదు అంత చేయవలసింది... ఆయన మాత్రం కార్లలో తిరుగుతూ ముడుపులు మాత్రం కేవలం కార్లలోనే తీసుకుంటున్నట్లు సమాచారం. నియోజకవర్గానికి చెందిన మరొక ఎక్సైజ్ అధికారి ఆయనకు ముడుపులు అందజేస్తే బెల్టు షాపులకు అనుమతి, లేనిపక్షంలో రెస్టారెంట్ల పై దాడులు.. అనంతరం నగదు వసూలు...గత రెండు రోజుల క్రితం స్థానిక వైన్స్ పరిసరాలలో నీరు అమ్ముకుంటున్న చిరు వ్యాపారులపై ఆయన తన ప్రతాపం చూపారు. తాను పై స్థాయి అధికారులకు ముడుపులు చెల్లించాలని అంటూ నీరు అమ్ముకుంటున్న వారి వద్ద నుండి సైతం ఐదు నుండి పదివేలు లంచం దిగ మింగిన సంఘటన అధికారికి మాత్రమే దక్కుతుంది.... మొత్తం మీద మాత్రం ఎర్రగొండపాలెంపూర్తిస్థాయిలో భ్రష్టు పట్టిపోయింది. లంచాలకు అలవాటు పడిన అధికారులు తమ పై స్థాయిలో అందజేయాలంటే బహిరంగంగానే చెప్పడం విశేషం... మరి ఒకవైపు అవినీతి రహిత ఆంధ్ర ప్రదేశ్ గా ఏర్పాటు చేద్దామని కూటమి ప్రభుత్వం అంటుంటే, అవినీతి ఆంధ్ర ప్రదేశ్ గా చేయడానికి యర్రగొండపాలెం మండల అధికారులు కంకణం కట్టుకున్నారని వార్తలు కేవలం ఇక్కడ మాత్రమే వినిపిస్తున్నాయి... మరి జిల్లా అధికారులు ఏ మేర స్పందించి ఇక్కడ జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేస్తారో లేదో వేచి చూడాలి..!

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

## ప్రతి వైసీపీ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ నేను అను నిత్యం ప్రజలలోనే ఉంటున్నానని, ఏ సమస్యఉన్న తన దృష్టికి తీసుకోని రావాలి అని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. గెలిచినా ఓడినా ప్రజల మధ్యన ఉండటమే నా కర్తవ్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సూపర్ సిక్స్ పథకాలు చెప్పి మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారం లోకి వచ్చారన్నారు. ఇలాంటి హామీలు మన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇవ్వరన్నారు.చేయగలిగిందే చెప్తాడు-చెప్పిందే చేస్తాడు మన నాయకుడు అన్నారు. వచ్చే ఎన్నికలలో మార్కాపురం నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ జెండా రెపరెపలాడే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, సూరెడ్డి సుబ్బారెడ్డి, మార్కాపురం జడ్పీటీసీ నారు బాపనరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇమ్మడి ఆధ్వర్యంలో పిఠాపురం లో 25 వేల మందికి అన్నదానం



- 12 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సభ ప్రాంతంలో నిర్వహణ

- పెద్ద ఎత్తున పాల్గొన్న మార్కాపురం నియోజకవర్గ జన సైనికులు

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)పిఠాపురం చిత్రాడ దగ్గర జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం లో మార్కాపురం జనసేన పార్టీ నియోజక వర్గ ఇంచార్జి ఇమ్మడి కాశీనాధ్ పాల్గొన్నారు. కాశీనాధ్ నాయకత్వాన జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు సుమారు 25,000 మంది జన సైనికులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కాశీనాధ్ తదితరులు ముందుగా పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టెంకాయ కొట్టి భోజన కార్యక్రమాన్ని మొదలు పెట్టి మీడియా తో మాట్లాడారు. ఇమ్మడి కాశీనాథ్, శ్రావణి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందు ముందు జరగబోయే జనసేన కార్యక్రమాలలో యువత పెద్ద యెత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## నాగేల్లముడుపులో ఘనంగా పదవ తరగతి వీడ్కోలు సభ




- విద్యార్థులకు పలు సూచనలు చేసిన హెచ్ ఎం

అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 14): మండలంలో నాగేళ్ళముడుపు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి పాఠశాల హెడ్మాస్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మొదటి సారిగా పాఠశాల తరుపున పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థి, విద్యార్థినులకు సూచనలు సలహాలు ఇచ్చారు. భవిష్యత్తులో చదువుపై అదృష్టం పెట్టి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పాఠశాల అభివృద్ధి కి తన వంతు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు.పాఠశాల సోషల్ ఉపాధ్యాయుడు సిరిగిరి కుమార్ , పిల్లలకు ప్రోత్సహంగా బహుమతులు అందజేశారు. విద్యకమిటి చైర్మన్ పదవతరగతి మొదటి శ్రేణి,ద్వితయశ్రేణి లేదా మంచి మార్కులు సాధించిన వారికి తగిన బహుమతి అందజేస్తాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు, హిందీ, ఉపాధ్యాయురాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి తిరునక్షత్ర మహెూత్సవం



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 14): శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి తిరు కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి మహిళా సేవా సంఘం, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు కార్యక్రమ ఏర్పాట్లను ఆలయ ఈవో గొలమారి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావం దినోత్సవం వేడుకలు




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(మార్చి 14): యర్రగొండపాలెం జనసేన పార్టీ జనసేన యూత్ నాయకుడు నక్కా శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారంరోజు పార్టీ కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. నాయకులు,అభిమానులు మధ్య పార్టీ ఆవిర్భావం సందర్భంగా కేకులు కట్ చేసి భోజనాలు ఏర్పాటు నిర్వహించారు. మార్కాపురం రోడ్డులో గల అనాధ ఆశ్రమంలో వృద్ధులకు, మానసిక రోగులకు, ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు పేషంట్ల కు పండ్లు, భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన యూత్ నాయకుడు నక్కా శీను (గుంటూరు శ్రీనివాస్), బి. క్రిస్టఫర్,భీమిశెట్టీ.వెంకటేశ్వర్లు,చెన్నకేశవులు, మహేష్, ఆజాదు, కోటయ్య భాస్కర్, అంజి, వెంకటేశ్వర్లు, పి.రమేష్, ఏ.శ్రీను ,సైదా,బాజీ, టయర్ షాపు సైదా సాయి,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర ఇంజనీరింగ్ కళాశాల కి న్యాక్ బి గ్రేడ్




అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 14): ఇందిర ఇంజనీరింగ్ కళాశాలకి నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (న్యాక్) బి గ్రేడ్ జారీచేసింది. కళాశాలలో అమలు చేసే విద్యా విధానాలు, ఫలితాలు, అధ్యాపకులు, పరిశోధనా విభాగాలు, మౌలిక సౌకర్యాలు, విద్యార్థులకు అందించే సదుపాయాలు లాంటి విభాగాల్లో నాణ్యతను పరీక్షించి, దాని ఆధారంగా గ్రేడ్లను న్యాక్ జారీ చేస్తుంది.ఫిబ్రవరి 28 నుండి నుంచి మార్చి 1 తేదీ వరకు ఇందిర కళాశాలలో పర్యటించిన న్యాక్ బృందం మౌలిక సదుపాయాలు,విద్యా విధానాలు, కళాశాల అవలంభిస్తున్న విధానాలపై సంతృప్తి వ్యక్తం చేసి 'బి' గ్రేడ్ ఇచ్చినట్లు కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.రాఘవేంద్రలు తెలిపారు. ఈ ఘనత సాధించటానికి కృషి చేసినటువంటి కళాశాల లోని అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి, విద్యార్థులకు అందరికి కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల రాజశేఖరరెడ్డి, విభాగాధిపతులు కే సురేంద్ర రెడ్డి, సి హెచ్ పుష్పలత, సత్యవాణి, షేక్. నసీమ, ఎన్.గంగరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 14): జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలోని కుంటలో ఆ పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ సేవ స్ఫూర్తితో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నడు జరగని జనసేన పండుగ గ్రామగ్రామాన జరుగుతుందని చిన్న పాల్ తెలిపారు. గెలిచి విజయోత్సవ సభ నిర్వహించుకుందామని చెప్పినట్లుగానే అధినేత చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాకం సందీప్, జడ్డ రాజు, ఎనిబెర జాని, కొదమల బాబు, వెంకటేశ్వర్లు, ఆవుల రాజు, వినయ్ కుమార్, శ్రీరామ్, పాపయ్య, సతీష్, నాగేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

పంతులు మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆర్యవైశ్య నేత పోలేపల్లి జనార్ధన్






అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 14): తర్లుపాడు గ్రామం లో గల బస్టాండ్ సెంటర్ లో వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు శుక్రవారం తర్లుపాడు శిరిడి సాయి మందిరం ఆవరణలో ఆలయ చైర్మన్ మాదాల.నాగ మల్లికార్జున ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పోలేపల్లి జనార్ధన్ ప్రారంభించారు. మజ్జిగ పంపిణీ చేసారు.అనంతరం జనార్ధన్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు గ్రామాలలో, రహదారులలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ టీచర్ కోలగట్ల. నారాయణరెడ్డి, నెహ్రూ యూత్ అధ్యక్షులు బెడుదూరి. పుల్లయ్య, కుందూరు. పెద్ద కాశిరెడ్డి, మాదాల. శంకర్, కోటేశ్వరరావు, గాలి రంగారెడ్డి పాల్గొని పానకం పంపిణీ చేశారు.

## కందులు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం



అగ్నిన్యూస్,తర్లుపాడు(మార్చి14): ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం కనీసం మద్దతు ధర అందించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కందులకొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి,హొహొకూటమి నాయకులహొచేతులు మీదుగా శుక్రవారం కొబ్బరికాయ కొట్టిహొహొప్రారంభించారు.ఈ సందర్భంగాహొపి ఏ సి ఎస్ స్పెషల్ ఇంచార్జి కే. వెంకటేశ్వర్లు రెడ్డిహొహొమాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపిటహొహొవేసిందని, రైతులు కందుల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులుహొహొకూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనె కందులు విక్రయించి క్వింటాకు రూ.7550 మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలోహొహొమండల వ్యవసాయ అధికారి టి.వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ నాయకులు జి.రత్నకుమార్, టిడిపి నాయకులు ఈర్ల. వెంకటయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు గౌతకట్ల సుబ్బయ్య, కాలంగి.శ్రీనివాసులు, గోసు నరసింహగోసు వెంకటేశ్వర్లు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులుహొహొగాయం లక్ష్మిరెడ్డి, టిడిపి,జనసేన నాయకులు గుంటు ప్రేమ్ కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ప్లాస్టిక్ వస్తువులు ఉపయోగిస్తే కఠిన చర్యలు



**- కమిషనర్ నారాయణరావు**

అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి14): పర్యావరణ పరిరక్షణ నిమిత్తం 120 మైక్రాన్ కంటే తక్కువ పరిమాణం కలిగిన ప్లాస్టిక్ కవర్లను వాడరాదని ఇకపై ఎవరైనా వాడినట్లయితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని కమిషనర్ నారాయణరావు హెచ్చరించారు. ప్లాస్టిక్ కవర్ల తో పాటు ప్లాస్టిక్ గ్లాసులు, టీ కప్పులు, ప్లాస్టిక్ ఇయర్ బడ్స్, క్యారీ బ్యాగులు, ధర్మకోల్ ప్లేట్లు, కప్పులు వాటర్ ప్యాకెట్స్ ప్లాస్టిక్ స్పూన్స్ వంటి ప్లాస్టిక్ వస్తువులు అమ్మిన, కొన్నా, వాడినా వారిపై ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. వ మార్చి 15 నుంచి ప్లాస్టిక్ నిషేధం పూర్తిస్థాయిలో అమలులో ఉంటుందని కావున పట్టణ ప్రజలు వ్యాపారస్తులు అందరూ పైన తెలిపిన నిషేధిత వస్తువులను కలిగి ఉన్నా, ఉపయోగించినా, వినియోగదారులు సదరు వస్తువులను విక్రయించిన వ్యాపారస్తులకు కూడా పెనాల్టీ లు విధించడం జరుగుతుందని తెలిపారు. పట్టణ ప్రజలందరరూ పురపాలక సంఘంతో సహకరించి మార్కాపురం పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత మార్కాపురం గా తీర్చిదిద్దుటకు తమవంతు సహాయాన్ని అందించాలని కమిషనర్ కోరారు.

## వేడుకగా లక్ష కుంకుమార్చన






అగ్నిన్యూస్,ఒంగోలు(మార్చి14): శ్రీ మాత్రే నమః అంటూ మహిళలు లక్ష కుంకుమార్చన కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఒంగోలు మండలం కరవధిలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పూర్ణిమ సందర్భంగా శ్రీ లక్ష్మీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన ఆరాధన, గోపూజ, పంచామృత అబిషేకం అమ్మవారికి ఘనంగా నిర్వహించారు.అనంతరం లక్ష్మీ లక్ష కుంకుమార్చన, 108 వెండి పద్మాలతో పూజ వేడుకగా నిర్వహించారు. అనంతరం లక్ష్మీ సువాసిని పూజ కార్యక్రమంలో 50 మంది ముత్తయిదువలు పరస్పరం చీర రవిక గుడ్డ, పూలు పండ్లు పసుపు కుంకుమలను పరస్పరం ముత్తయిదువ వాయునంగా అందించారు.

## వేడుకగా డోలోత్సవం

శ్రీకృష్ణ పరమాత్ముని మొదటి సారిగా ఊయలలో పడుకోబెట్టిన రోజు ఈరోజే కావడంతో వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణ విగ్రహాలకు డోలోత్సవం వేడుకగా నిర్వహించారు. మహిళలు భక్తులు హరే కృష్ణ నామ సంకీర్తనతో డోలోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. అనంతరం మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో దేవస్థాన ఈవో వి శ్రీనివాస బాబు, ఆలయ ప్రధాన అర్చకులు నారాయణ,రఘు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు



- పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- సీఎం చంద్రబాబు

(అగ్ని ప్రతినిధి,అమరావతి)నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. పేర్లను సిఫారసు చేసేందుకు కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని చెప్పారు. ఆయా పదవుల కోసం పార్టీకి కష్టపడిన వారి వివరాలు అందించాలని కోరారు. తెదేపాకు చెందిన మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు."సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తాం, రాష్ట్రవ్యాప్తంగా 21 ప్రధాన ఆలయాలకు ఛైర్మన్ల నియామకం చేపడతాం, నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి, వాటిని నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. మొదటి సారే పదవులు రాలేదని అనుకోవద్దు. రెండేళ్ల పదవీకాలం ముగిశాక మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తాం అని అన్నారు. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నట్లే ఇప్పుడూ హుందాగా వ్యవహరించాలని చంద్రబాబు సూచించారు.తెదేపా నేతలు ఏ స్థాయిలోనూ వైకాపా నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని స్పష్టం చేశారు.నేను ఇలా చెబితే..వైకాపాకు ఓటేసిన వారికి పథకాలు ఇవ్వొద్దన్నట్లు ప్రచారం చేస్తున్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో వివక్షఉండదు. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు.సంక్షేమ పథకాలు వేరు.. రాజకీయ సంబంధాలు వేరు.పార్టీలో గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా చూసే బాధ్యత మంత్రులదే. జిల్లా ఇన్చార్జ్ మంత్రులు వారిజిల్లాల్లో పర్యటనల సంఖ్య పెంచాలి. కూటమిలోనిమూడు పార్టీల నేతలు, కార్యకర్తలను కలుపుకొనిముందుకెళ్లాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి జన్మ నక్షత్ర మహోత్సవం





అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 14): పట్నంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో శుక్రవారం అయ్యప్ప స్వామి జన్మ నక్షత్ర మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. అర్చకులు రాఘవ స్వామి, స్వామివారికి అభిషేకాధి కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించారు. మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, లీలావతి దంపతులు స్వామివారి జన్మ నక్షత్రం మహోత్సవానికి ఉభయదారులుగా వ్యవహరించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారి యొక్క కార్యక్రమాలను తిలకించారు. అనంతరం తీర్థప్రసాదాలతో కార్యక్రమం ముగిసింది.



# స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన సదస్సు




అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి 14): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై శనివారం ఉదయం 8:30 గం.లకు గడియార స్తంభం సెంటర్ వద్ద అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ నారాయణరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, మార్కాపురం మున్సిపల్ చైర్ పర్సన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు, వార్డ్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు హాజరవనున్నారని కమీషనర్ నారాయణ రావు తెలిపారు.

# అమరావతి పనుల పునఃప్రారంభం...!



## - ఏప్రిల్ 15-20 మధ్య ప్రధాని మోదీ రాక?

(అగ్ని ప్రతినిధి:అమరావతి)

రాజధాని అమరావతి పునర్నిర్మాణాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. రాజధానిలో నవ నగరాల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా చేయించాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఏప్రిల్ 15 నుంచి 20 తేదీల మధ్య అమరావతికి ప్రధాని వచ్చే అవకాశముంది. తొలి దశలో రాజధానిలో నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పన కు రాష్ట్ర ప్రభుత్వం రూ.64,721 కోట్లు వెచ్చించనుంది. రూ.37,702 కోట్ల పనులకు ఇప్పటికే టెండర్లు ఖరారు చేసింది. నిర్మాణ పనులను మిషన్ మోడ్ లో చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈనెల 17 న రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తర్వాత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు అగ్రిమెంట్ లెటర్లు జారీ చేయనుంది. వర్క్ ఆర్డర్లు జారీ కాగానే ఏజెన్సీలు పనులను ప్రారంభించనున్నాయి.



RK అగ్ని న్యూస్ The Power Of Truth


# జనసేన పార్టీని బలోపేతం చేస్తాం



(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

## - ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు

మాజీ మంత్రి జనసేన పార్టీ సీనియర్ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో పార్టీ ని మరింత బలోపేతం చేస్తామని ఒంగోలు కార్పొరేషన్ లోని ఆపార్టీ కార్పొరేటర్లు ప్రకటించారు.జనసేన పార్టీ ఆవిర్బావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు లో ఆపార్టీ కార్పొరేటర్లు, నాయకులు, వీర మహిళలు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బొమ్మరిల్లు లొ కేక్ కట్ చేసి పరస్పర అభినందనలు తెలుపుకున్నారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.తొలుత పార్టీ వ్యవస్థాపకులు,పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బాలినేని నేత్రుత్వం లొ పార్టీ ని జిల్లా వ్యాప్తంగా మరింత బలోపేతం చేస్తామని పునరుద్ఘాటించారు.పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్తామని పేర్కొన్నారు.గత పుష్కర కాలంగా మంచి ఆశయం తొ పార్టీ ని నడిపి నేడు అద్భుతమైన విజయం సాధించారని కొనియాడారు. ఇంతటి తొ ఆగకుండా పార్టీ ని ఇంకా ఉన్నత స్థితికి చేర్చేందుకు సైనికులుగా కష్ట పడతామని అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బాలినేని లాంటి నాయకులు నేడు జనసేన పార్టీ లొ ఉన్నారని, వారి అనుభవం పార్టీ మరింత బలోపేతం చేసేందుకు ఎంతో ఉపయుక్తం అవుతుందని తెలిపారు. నేడు కూటమి లొ ఉన్నందున అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అందరి తొ కలసి పనిచేస్తామని పేర్కొన్నారు.ఎటువంటి భేషజాలకు తావు ఉండదన్నారు.ఈ కార్యక్రమం లొ నగర డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు,, కార్పొరేటర్లు ఈదర సురేష్ బాబు, యనమదల నాగరాజు, గోపాలరెడ్డి,లక్ష్మి కోటేశ్వరమ్మ,తాడి కృష్ణలత,నీలం సరోజ,ఎండేటి పద్మ పార్టీ నాయకులు గోలి తిరుపతి రావు,అజీస్,తాతపూడి కరుణాకర్,బండారు శేషగిరి, నాగరాజు, కుంచాల శ్రీనివాసరావు,మహేష్,తన్నీరు నాగేశ్వరరావు, గండు మధు,నీలంరాజు,రాఘవ ఎండేటి రంగారవు,వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా గిరి ప్రదక్షిణం.. తరలి వచ్చిన భక్తులు



అగ్ని న్యూస్,త్రిపురాంతకం(మార్చి 14):

త్రిపురాంతకం కొండపై వెలసిన త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయం చుట్టూ శుక్రవారం భక్తులు గిరిప్రదక్షిణ నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథ శాస్త్రి ఆధ్వర్యంలో తూర్పు మెట్ల వద్ద పూజలు చేశారు. ఆలయం చుట్టూ మూడు కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షిణ చేశారు.కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

# సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం

లో పెట్టుబడి తో..

## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)